విశాలాంధ్ర



తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా



బుధవారం 31, జనవరి 2024 8పేజీలు

తిరుపతి పుణ్యక్షేత్రం అభివృద్ధికి కృషి చేస్తాం

నూతన కమిషనర్ అధితి సింగ్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి పుణ్యక్షేత్రం అభివృద్ధికి అందరిని సమన్వయం చేసుకొని కృషి చేస్తానని తిరుపతి నగరపాలక సంస్థ నూతన కమిషనర్ గా మంగళవారం బాధ్యతలు చేపట్టిన అధితి సింగ్ అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాంబర్లో పదవి భాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె మాట్లాడుతూ విశాఖపట్నంలో ట్రైనీ కలెక్టర్ గా, విజయవాడలో సబ్ కలెక్టర్ గా పని చేసిన తనకు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ గా భాధ్యతలు చేపట్టడం సంతోషంగా వుందని, తిరుపతి అభివృద్ధి విషయంలో ప్రజలను, ప్రజా ప్రతినిధులను, అధికారులను, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తానని తెలిపారు. కమిషనర్ గా భాధ్యతలను స్వీకరించిన అధితి సింగ్ కు డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు, నరసింహాచారి, కార్పొరేటర్లు, అన్ని విభాగాల అధిపతులు, సిబ్బంది, తిరుపతి అర్బన్ ఎమ్మార్వో, రెవెన్యూ సిబ్బంది కలిసి అభినందనలు తెలియజేసారు. అనంతరం అన్ని విభాగాల అధిపతులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించిన కమిషనర్ అధితి సింగ్ మాట్లాడుతూ తిరుపతికి దేశంలోనే ప్రత్యేక స్థానమున్నదని, తిరుపతిని అన్ని విషయాల్లో ముందుకు తీసుకెళ్లెందుకు అందరం కృషి చేద్దామన్నారు.

కలెక్టరేట్ ఎదుట సర్పంచ్‌ల నిరాహార దీక్షలు

నిధులు మంజూరు చేయాలని డిమాండ్

విశాలాంధ్ర- చిత్తూరు: గ్రామపంచాయతీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించడం దారుణమని సర్పంచుల సంఘం జిల్లా నేత కోక ప్రకాష్ నాయుడు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు కోక ప్రకాష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను జగన్ ప్రభుత్వం దారి మళ్ళించడంతో ఉత్సవ విగ్రహాల్లా సర్పంచులు మిగిలిపోవాల్సి వస్తుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల హక్కులను హరిస్తోందన్నారు. గ్రామాల్లో చిన్నచిన్న మరమ్మతుల కోసం కూడా నిధులు లేకుండా అల్లాడే పరిస్థితి నెలకొందన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా ఓవర్ హెడ్ ట్యాంకుల శుభ్రతకు, బ్లీచింగ్ చల్లే పరిస్థితి కూడా లేదని తెలిపారు. సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి సర్పంచుల హక్కులను పూర్తిగా హరించారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని ఈ సందర్భంగా సర్పంచులు హెచ్చరించారు. సర్పంచ్ల నిరవధిక నిరాహార దీక్షలకు టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, కటారి హేమలత, గిర్వాణి చంద్రప్రకాష్, సి ఆర్ రాజన్, లు తమ సంఘీభావం తెలిపారు. ఈ దీక్షలో జిల్లా సర్పంచ్ సంఘం నేతలు పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

ఎన్నికలవేళ నియోజకవర్గంలో మళ్లీ విధుల్లోకి పాత ఎస్ఐలే

విశాలాంధ్ర- సత్యవేడు: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఇక్కడ గతంలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన కొందరు పోలీస్ అధికారులను మళ్లీ ఇక్కడికే పోస్టింగులు ఇచ్చి విధులు చేరడం చర్చనీయాంశంగా మారింది.ఇందులో బాగానే సత్యవేడు ఎస్ఐగా వీరాంజనేయులు, వరదయ్యపాలెం ఎస్సైగా ప్రతాప్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు.అయితే వీరిద్దరూ ట్రైనీ ఎస్ఐలుగా సత్యవేడు పోలీస్ స్టేషన్లో గతంలో బాధ్యతలు నిర్వహించడం జరిగింది.ఈ నేపథ్యంలో 202లో వీరాంజనేయులు,ప్రతాప్ ఇద్దరు సత్యవేడు పోలీస్ స్టేషన్లో ఒకేసారి ట్రైనింగ్ ఎస్ఐలు గా విధులు నిర్వహించి బదిలీ అయ్యారు.ఇందులో ప్రతాప్ 2022 వరకు ఇక్కడే విధులు నిర్వహించి బదిలీపై నాగలాపురం తదనంతరం కేవీపీబీ పురం పోలీస్ స్టేషన్లో కొంతకాలం ఎస్సైగా బాధ్యతలు నిర్వహించారు.వీరాంజనేయులు 2023 వరకు ట్రైనీ ఎస్ఐగా ఇక్కడే పని చేసి బదిలీల్లో భాగంగా కడప జిల్లాకు వెళ్లారు.అయితే ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియలో సంబంధం ఉన్న వివిధ శాఖల అధికారులను బదిలీ చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఎస్ఐల బదిలీలు జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఇక్కడే ట్రైనింగ్ ఎస్సైగా,ప్రొఫెషనరీ ఎస్సైగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన వీరాంజనేయులు మళ్లీ సత్యవేడు ఎస్సైగా,ప్రతాప్ను వరదయ్యపాలెం ఎస్సైగా నియమిస్తూ పోలీస్ ఉన్నతాధికారులు జారీ చేయడం, విధుల్లో చేరడం చకచకా జరిగిపోయింది.అయితే నియోజకవర్గంలోనే ఎస్ఐలుగా పని చేసి వెళ్లిన పాతవారిని ఎన్నికలవేళ ఎస్ఐలుగా నియమించడం స్థానికంగా చర్చనీయాశమ వుతున్నది.ఇదిలా ఉండగా శ్రీసిటీ హైటెక్ పోలీస్ స్టేషన్లో డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న జగదీష్ నాయక్ ఎప్పుడో ఐదేళ్ల క్రితం సిఐగా ఇక్కడికి వచ్చారు.ఇక్కడే విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొందారు.అయితే సాధారణంగా నిబంధన మేరకు పదోన్నతి పొందిన పోలీసు అధికారులను వేరే చోటుకు బదిలీ చేయాల్సి ఉంది.అయితే పోలీసు ఉన్నతాధికారులు ఇందుకు భిన్నంగా వ్యవహరించి జగదీష్ నాయక్ను శ్రీ సిటీ డిఎస్పీగా ఇక్కడే నియమించడంతో కొనసాగుతున్నారు. ఎన్నికలవేళ జగదీష్ నాయక్ను కూడా ప్రభుత్వం బదిలీ చేస్తుందా లేదా ఇక్కడే ఉంచుతారా అన్నది స్థానికులు చర్చించుకుంటున్నారు.

తిరుపతి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టనున్న లక్ష్మీషా

విశాలాంధ్ర - తిరుపతి : ఎండి గృహ నిర్మాణ శాఖ నుండి లక్ష్మీషా తిరుపతి జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన నేపథ్యంలో నేటి మంగళవారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న వీరికి సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్, విమానాశ్రయ డైరెక్టర్ శివప్రసాద్, శ్రీకాళహస్తి, తిరుపతి ఆర్డీఓ లు రవి శంకర్ రెడ్డి, నిషాంత్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వేంకటేశ్వర రావు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు ఏర్పేడు తాసిల్దారు శివప్రసాద్, రేణిగుంట తాసిల్దర్ ఉదయ్ సంతోష్ తదితరులు సాదర స్వాగతం పలికారు.రేపు బుధవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం తిరుపతి జిల్లా కలెక్టర్ గా లక్ష్మీ షా బాధ్యతలు చేపట్టనున్నారు.

వినియోగదారుల సేవే పరమావధి

ఎపిఎస్ పిడిసిఎల్ డైరెక్టర్ ఎన్.వి.ఎస్. సుబ్బరాజు

విశాలాంధ్ర - తిరుపతి : వినియోగదారుల సేవే పరమావధిగా భావించిన మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా విద్యుత్ అధికారులు, సిబ్బంది వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలని ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (టెక్నికల్, హెచ్ఆర్డి) ఎన్.వి.ఎస్. సుబ్బరాజు పేర్కొన్నారు. ఎపిఎస్పి డిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో మంగళవారం ఉదయం మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సుబ్బరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమాల్లో గాంధీజీ అవలంభించిన మానవతావాదం, అహింస, శాంతి సిద్ధాంతాల గురించి అందరూ తెలుసుకోవాలన్నారు. నేటి యువత గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా కుల,మత బేధాలను విడనాడి సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ఐటి) కె. శివప్రసాద రెడ్డి మాట్లాడుతూ సంస్థ ఉద్యోగులు అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ వినియోగదారులకు అత్యుత్తమ సేవలందించడం ద్వారా సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. భారతదేశంలో మాత్రమే కాకుండా ప్రపంచంలోని ఇతర దేశాల్లో కూడా గాంధీజీ సిద్ధాంతాలను అనుసరించడం గొప్ప విషయమన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణాదేవి, వై. లక్ష్మీనరసయ్య, పి. అయూబ్ ఖాన్, కె. గురవయ్య, కె.ఆర్.ఎస్. ధర్మజ్ఞానీ, జాయింట్ సెక్రటరీ ఎ. రాధాజయశ్రీ, జనరల్ మేనేజర్లు ఆదిశేషయ్య, రామచంద్రరావు, చంద్రశేఖర్ రావు, గోపాల కృష్ణ, మురళి, సురేంద్ర రావు, శ్రీకాంత్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

"జాతీయస్థాయి ఉత్తమ గ్రీన్ మాస్టర్ పురస్కార అవార్డు గ్రహీత వనపర్తి వెంకట సిద్ధులు "

"జాతీయస్థాయి ఉత్తమ గ్రీన్ మాస్టర్ పుష్కరం "

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలం కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు ,గ్రీన్ మాస్టర్ మాస్టర్ వెంకట సిద్ధులు కు జాతీయ ఉత్తమ పురస్కార అవార్డు అందుకున్నారు.

2లో

"జాతీయస్థాయి ఉత్తమ గ్రీన్ మాస్టర్ పుష్కరం "

(మొదటి పేజి తరువాయి) "ఇండియా హాబిటట్ సెంటర్ "నందు "సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్ మెంట్" డైరెక్టర్ జనరల్ సునీత నరైన్ చేతుల మీదుగా మూడవసారి జాతీయ స్థాయి హరిత పాఠశాల అవార్డులో భాగంగా ఉత్తమ గ్రీన్ మాస్టర్ వనపర్తి వెంకట సిద్ధులు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ వీరి కృషిని అభినందించి హరిత పాఠశాల కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో అమలవుతున్న శక్తి వనరులు, నేల, నీరు, పాఠశాల వ్యర్థాల వినియోగం మరియు ఆహారం ,పరిశుభ్రమైన గాలి మొదలగు అంశాల పనితీరుపై హర్షం వ్యక్తపరచి వాటిని సమీక్షించారు. నిరంతర కృషి, పట్టుదలే లక్ష్యంగా పాఠశాలలో హరిత పాఠశాల కార్యక్రమాలను కొనసాగిస్తూ ,పాఠశాల ఆవరణలో గార్డెన్ ఏర్పాటు, ఉద్యానవన మొక్కలను నాటడం ,వాటిని పరిరక్షించడం చేస్తున్నారు. అంతే కాకుండా నిరంతరం పాఠశాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తూ, పాఠశాల కార్యక్రమాల్లో దాతలను, ప్రజలను భాగస్వాములను చేస్తూ, పాఠశాలలో జరిగే వివిధ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తూ, తోటి ఉపాధ్యాయుల, విద్యార్థుల మన్ననలు పొందుతూ, పాఠశాల కీర్తిప్రతిష్టలు పెంపొందించుటకు కృషి చేస్తున్నారు.

సమస్యలపై స్పందించండి

చంద్రగిరి మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: మండలంలో నెలకొన్న సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. మండలంలో నిధులు కేటాయించిన పనులు ప్రారంభించండని ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీడీవో బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుత్తు శాఖ సంబంధించి ప్రజా ప్రతినిధులు వారి పరిధిలోని సమస్యలు అధికారులకు విన్నవించుకున్నారు. నాగలమ్మ కూడలి నుంచి శ్రీనివాస మంగాపురం వరకు మరియు బొప్పరాజు పల్లి నుంచి గంగుడుపల్లి రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు అయిందని ఆర్ అండ్ బి అధికారులు సభాముఖంగా వెల్లడించారు. అధికారులు శాఖాపరంగా వారి వారి శాఖలోని పెండింగ్ పనులను పూర్తిచేసి ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు. ప్రతిపక్ష పార్టీ ప్రాదేశిక సభ్యులు లేనప్పటికీ అధికార పార్టీ ప్రాదేశిక సభ్యులే వారి వారి ప్రాంతాల్లోనే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా శాఖాధిపతులు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్సీపీలో తెలుగు యువత చేరిక

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో పాకాల మండలం మద్దినాయన పల్లికి చెందిన తెలుగు యువత నాయకులు వైఎస్ఆర్సీపీ లో చేరారు. మద్దినాయన పల్లికి ఇ.రమేష్, పి.ప్రసాద్ లకు మోహిత్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. మంగళవారం తుమ్మలగుంటలోని తుడా ఛైర్మెన్ నివాసం వద్ద జరిగింది. సీఎం జగన్ పాలన, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదరణతో పాటు ప్రజలకు సేవ చేయడంలో యువ నాయకుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చూపుతున్న చొరవకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఇ.రమేష్, పి.ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మొగరాల డివిజన్ అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, జయదేవ్, వెంకటేష్, కేశవ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు :పులివర్తి సుధా రెడ్డి

విశాలాంధ్ర - పాకాల : చంద్రబాబుతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి తెలిపారు. మంగళవారం పాకాల మండలంలోని దామల చెరువులో పులివర్తి సుధా రెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం నూతనంగా ఏర్పడిన రాష్ట్రానికి చంద్రబాబు అనేక పరిశ్రమలను తీసుకుని వచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేశార న్నారు. అయితే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే అతని అత్యాశతో ఆ పరిశ్రమలన్నీ పక్క రాష్ట్రాలకు పారిపోయాయని దీంతో రాష్ట్ర అభివృద్ధి నిలిచిపోవడమే కాకుండా యువత ఉద్యోగాలు లేక పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారన్నారు. సంక్షేమ పథకాలను పెద్ద ఎత్తున అమలు అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న వైకాపా ప్రభుత్వం ప్రజలకు 10 రూపాయలు ఇచ్చి వారి వద్ద నుండి వంద రూపాయలు దోచుకుంటున్న విషయాన్ని ప్రజలు గమనించాలని తెలిపారు. మళ్లీ పొరపాటున వైకాపా అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న మేనిఫెస్టోలోని అంశాలను ఇంటింటికి వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు నెలనెలా 1500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, ప్రతి పేద మహిళలకు నెలకు ఉచితంగా రెండు గ్యాస్ సిలిండర్ల ను పంపిణీ చేయడం జరుగుతుందని అదేవిధంగా రైతులకు రైతు భరోసా సాయాన్ని పెంచనున్నట్లు తెలియజేశారు. గత ఎన్నికలలో పులివర్తి నాని ఓటమి చెందినా ఐదేళ్లుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని అటువంటి వ్యక్తి కి వచ్చే ఎన్నికల్లో ఓట్లు వేసి శాసనసభ్యుడిగా గెలిపించి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెలుగుదేశం, జనసేన నాయకులు పాల్గొన్నారు.

సీసీఆర్ ఆధ్వర్యంలో "అవినీతి రహిత భారత్ వ్యాస రచన పోటీలు

విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు

విశాలాంధ్ర -వరదయ్య పాలెం : అవినీతి రహిత భారతదేశం అను అంశంపై జనవరి 04 వ తేదీన నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతి,ప్రదానం చేశారు.బాలురు విభాగంలో అస్లాం,కృష్ణ చేతన్,ఢిల్లిబాబు ప్రధమ,ద్వీతీయ,తృతీయ బహుమతులు పొందగా,బాలికల విభాగంలో దేవకీ,రోజారమణి యోగేశ్వరి బహుమతులు పొందారు.వీరికి జ్ఞాపికలతో పాటు ప్రశంసాపత్రంను, పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలుపుతూ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి చేతుల మీదుగా కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్(సీసీఆర్)సంస్థ ఆధ్వర్యంలో,ఆ సంస్థ జాయింట్ సెక్రటరీ గుత్తి త్యాగరాజు ఆధ్వర్యంలో,ప్రతినిధి ఎలియేజర్ పల్లిపట్టు అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులు సీసీఆర్ సంస్థ చైతన్యం తో ముందుకు రావడం సుమారు 20 మంది విద్యార్థులు పాల్గొనడం శుభపరిణామం అన్నారు.అవినీతి రహిత భారతదేశము గురించి విద్యార్థులు వ్రాసిన విధానం చాలా బాగుందని కితాబు ఇచ్చారు.విద్యార్థులు వ్రాసిన వ్యాసాలను తాను చదివానని,వారి ఆలోచన విధానం చక్కగా ఉందని అన్నారు.ఎంతోమంది తెచ్చిన స్వంతంత్ర దేశంను,అవినీతి రహిత దేశంగా ఊహించుకుంటే అద్భుతంగా ఉందని,ఇది నిజం అయ్యేందుకు యువత,భావి భారత పౌరుల కృషి అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా దేశభక్తుల సేవలను గుర్తుకు తెచ్చారు.అవినీతి లేని కొన్ని దేశాలు అద్భుతమైన ప్రగతి సాధించడం చూస్తున్నామని, విశ్వగురువు గా భారత్ పేరు ప్రఖ్యాతులు వస్తున్న సమయంలో,అవినీతి రహిత భారతదేశం కూడా సాధ్యం అవుతుందన్న ఆశాభావం వ్యక్త పరచారు.విద్యార్థులు తమ హక్కులు,భాద్యతలు గురించి తెలుసుకుంటూ,చట్టల గురించి,సమ సమాజం పట్ల కూడా అవగాహన పెంచుకోవాలి అన్నారు.ప్రభుత్వం కేటాయించిన టోల్ ఫ్రీ నెంబర్లు 100,101,108,14400,14500,1902 తదితర నెంబర్ల గురించి అవగాహన పెంచుకోవాలి అని అన్నారు.ఈ అవకాశం కల్పించిన కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి మేడంకి,కళాశాల సిబ్బందికి, సహాయ సహకారాలు అందించిన వరదయ్యపాలెం యువకులు శివకుమార్,పామాంజి ఉదయ్ మార్,మరియు సీసీఆర్ లోకేష్,తదితరులకు కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ సంస్థ తరపున ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదిమూలం దిష్టిబొమ్మను

దగ్ధం చేసిన వైసిపి నాయకులు

విశాలాంధ్ర - వరదయ్య పాలెం : సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం కు ఇక్కడ ఎన్నికల్లో గెలిచే పరిస్థితులు అంత బాగా లేకపోవడంతో ఆయనకు తిరుపతి ఎంపీ టికెట్ కేటాయించి తిరుపతి ఎంపీ గురుమూర్తికి సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం జగన్ ప్రకటించడంతో అప్పటినుండి అధిష్టానం తీరుపై అసంతృప్తిగా ఉన్న సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం కొన్ని రోజులు కార్యక్రమాలకు దూరం ఉంటూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేశారు.నియోజకవర్గంలో అక్రమ దందా నడిపిస్తున్నారని తనకు ఎమ్మెల్యే టికెట్ రాకపోవడానికి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కారణమని అనుచిత వ్యాఖ్యలు చేసిన సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం ఆయన కుమారుడు సుమన్ తో కలిసి నారా లోకేష్ ని కలిశారు. మీడియాకి ఆ ఫోటోలు విడుదల కాగానే ఆగ్రహంతో ఊగిపోయిన వరదయ్య పాలెం మండలం వైసీపీ నాయకులు ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ వ్యతిరేక నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డీ, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు, ఎంపీపీ భర్త దామోదర్ రెడ్డీ, సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు చంద్రా రెడ్డీ, సింగల్ విండో అధ్యక్షులు హరిబాబు, శ్రీధర్ రెడ్డీ, మండల ప్రధాన కార్యదర్శి రెడ్డి సునీల్,శివ,బాస్కర్ రెడ్డీ,ఓడూరు ఉజ్వల రెడ్డీ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గండబోయన పల్లి జెడ్పి హై స్కూల్‌కి జాతీయ హరిత పాఠశాల అవార్డు

విశాలాంధ్ర-పీలేరు:- వాల్మీకిపురం మండలం గండబోయనపల్లి జెడ్పి హై స్కూల్ కి న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి నిర్వహించిన గ్రీన్ స్కూల్ ప్రోగ్రాం లో భాగంగా దేశంలోనే ఉత్తమంగా నిలిచినందుకు లీల్యాండ్ మేనేజ్మెంట్ అవార్డులి ను ప్రదానం చేశారు. నేషనల్ గ్రీన్ స్కూల్ ప్రోగ్రామ్ లో భాగంగా పాఠశాల ఆవరణలో ఉన్న స్థలంలో 6 సంవత్సరాల నుండి 1.75 ఎకరాలలో లిమియావాకి మిని ఫారెస్ట్ ని పెంచుతున్నారు. ఈ కార్యక్రమం న్యూఢిల్లీ లోధి రోడ్ లోని స్టెయిన్ ఆడిటోరియంలో జరిగింది. పాఠశాల హెచ్. ఎమ్ రెడ్డిమోహన్, గ్రీన్ టీచర్ కిషోర్ కుమార్, ఎన్.జి.సి. విద్యార్థులను ఎన్.జి.సి. డైరెక్టర్ పి.ప్రవంతి, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం, ఉపవిద్యా శాఖాధికారి వరలక్ష్మి, రాష్ట్ర ఎన్జీసీ కో-ఆర్డినేటర్ నీలకంఠ, జిల్లా ఎన్జీసీ కో-ఆర్డినేటర్ రవీంద్ర రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

మండల అభివృద్ధికి సహకరించాలి

-అధికారుల గైరహాజరుపై ఎంపీపీ ఆగ్రహం

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. అలాగే సీసీ రోడ్లు నిర్మాణం కూడా 98 శాతం పూర్తి అయినట్లు ఎంపీపీ పేర్కొన్నారు. అలాగే మూడు నెలలకు ఒక్క సారి జరిగే మండల సర్వసభ్యసమావేశానికి కూడా అధికారులు గైరహాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సామావేశానికి హాజరు కానీ అధికారులకు నోటీసీ జారీ చేయాలని ఆదేశించారు. అనంతరం ఎంపీడీవో మోహన్ మురళీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి పంచాయతీల వారీగా గ్రామాల అభివృద్ధికి మంజూరు చేసిన రూ. 20 లక్షలను కొంత మంది సర్పంచ్లు గ్రామాల అభివృద్ధిపై చొరవ చూపకుండా నిధులు వారి ఖాతాల్లో మురుగుతున్నాయని. ఇప్పటికైనా స్పందించి అభివృద్ధి పనులను వేగవంతం చేసి ఖాతాలో ఉన్న నిధులను ఖర్చు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లేని పక్షంలో నిధులు వెనక్కి వెళ్లే అవకాశం ఉందన్నారు. గాజంకిలో అంగన్వాడీ కేంద్రం శిధిలావస్థలో ఉందని సమావేశం దృష్టికి తీసుకు రావడంతో స్పందించిన ఎంఈవో విజయకుమార్ నాడు-నేడు పథకం ద్వారా త్వరలో ఆధునీకరించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. కొల్లగుంట రైతు భరోసా కేంద్రంలో కూడా ఎరువులు అందుబాటులో ఉంచాలని ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ వైఎంపీపీ మణెమ్మ, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి, ఎంఈవో 2 మనోజ్కుమార్, సీడీపీవో పద్మసునంద, డాక్టర్ గోపినాథ్. పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్ లు, అధికారులు పాల్గొన్నారు.

సనాతన ధార్మిక సదస్సుకు ముమ్మరంగా ఏర్పాట్లు

- ఈవో ధర్మారెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి: తిరుమల ఆస్థాన మండపంలో ఫిబ్రవరి 3 నుండి 5వ తేదీ వరకు టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సనాతన ధార్మిక సదస్సుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేయాలని ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో మంగళవారం ఈవో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, తిరుమల ఆస్థాన మండపంలో మూడు రోజుల పాటు జరగనున్న సనాతన ధార్మిక సదస్సులో దేశంలోని ప్రముఖ మఠాధిపతులు, పీఠాధిపతులు, స్వామిజీలు పాల్గొంటారన్నారు. సదస్సుకు విచ్చేసే స్వామీజీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ముగ్గురు సీనియర్ అధికారులతో కూడిన సమన్వయ కమిటీని ఏర్పాటు చేసి, వివిధ మఠాధిపతులు, పీఠాధిపతులను సంప్రదించాలన్నారు. అదేవిధంగా ప్రతి స్వామిజీకి ఒక లైజన్ అధికారిని నియమించాలన్నారు. సదస్సు నిర్వహణకు ఏర్పాటు చేసిన దర్శనం, వసతి, ఆహార, రవాణా తదితర కమిటీలతో లైజన్ అధికారి సమన్వయం చేసుకోవాలన్నారు. అదేవిధంగా టీటీడీ నిర్వహించే ధర్మ ప్రచార కార్యక్రమాలపై ఎస్వీబీసి వీడియో రూపొందించాలని ఆదేశించారు. సదస్సులో పాల్గొనే స్వామిజీల సలహాలు, సూచనలు తీసుకునేందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో జేఈవోలు సదా భార్గవి, వేద విశ్వవిద్యాలయం విసి ఆచార్య రాణి సదాశివమూర్తి, డిపిపి కార్యదర్శి సోమయాజులు, ప్రోగ్రాం అధికారి రాజగోపాల్, దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి సహకరించని బ్యాంకర్లు

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్.సి ,ఎస్.టి.మానిటరింగ్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్.పి.పి.ఈశ్వరయ్య ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సమావేశానికి మండల ఎస్.సి,ఎస్.టి సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సభ్యులు మాటూరి ,మురళి మాట్లాడుతూ గత 10 సం.ల గా మండలం లో అంబేద్కర్ భవనం నిర్మాణం కొరకు స్థలం మంజూరు కొరకు అధికారులు కు వినతులు ను సమర్పించారు. కానీ ఇంతవరకు స్పందించిన అవకాశాలు లేవని వాపోయారు.అలాగే రాష్ట్రప్రభుత్వం ,కేంద్రప్రభుత్వం లు మా అభివృద్ధి కోసం ఎందరో నిరుద్యోగులకు ఉపాధి కల్పన కోసం పి.ఎం.జి.వై, స్టాండ్ అఫ్ ఇండియా వంటి సంక్షేమ పథకాలను అమలు చేసి అభివృద్ధి కి బ్యాంకర్లు సహకారాన్ని కోరుతూ ప్రవేశ పెట్టిన పథకాలు. కానీ మా లాంటి ఉపాధి అవకాశాలు లేకుండా రుణాలు కొరకు మండలం లోని బ్యాంకులు చుట్టూ తిరిగిన ప్రయోజనం శూన్యమని సమావేశంలో వాపోయారు. ఈ యొక్క మానిటరింగ్ సమావేశానికి మండలం లోగల కందూరు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు. కానీమిగిలిన బ్యాంక్ అధికారులు హాజరు కాక పోవడం గమనార్హం. బ్యాంకు అధికారులు సమాచారం ను అందుకొని రాలేదా,ఇంకేమైనా ఉందా అని ప్రశ్నించారు.ఈ విదంగా ప్రభుత్వ ఆశయాలను నిర్లక్ష్యం చేయడం వల్ల ఎస్.సి.ఎస్టి లకు న్యాయం ఎలా జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఎం.పి.పి. ఈశ్వరయ్య ,వైస్ ఎం.పి.పి. ప్రభాకర్ లు తహశీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి ,ఈ.ఓ.పి.ఆర్.డి.లక్ష్మీదేవి ,ఎం.ఈ ఓ.శివరత్నమ్మ, ఎ. పి.ఎం.శివ ,ఎ.పి.ఓ.దినకర్ ఏ.ఓ.సుధాకర్, వి.ఆర్.ఓ.లు, కార్యదర్శులు హాజరయ్యారు. కానీ అటవీశాఖ ,రవాణ శాఖ, పశు వైద్య శాఖ సహాయ సంచాలకులు, రక్షణ శాఖ అధికారులు గైర్హాజరు.

టిడిపి నాయకులకు ఇంటిగ్రేటర్ శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం టిడిపి పార్టీ కార్యాలయంలో టిడిపి పార్టీ నాయకులకు జీడి నెల్లూరు ఇన్చార్జ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ ఆదేశాల మేరకు మంగళవారం కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం మండల పార్టీ అధ్యక్షులు చెంగరాయల్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ నాగేశ్వర రాజు, రాజేంద్రరెడ్డి,యూనిట్ ఇన్చార్జ్ రవి యాదవ్,బూత్ కన్వీనర్ వాసుదేవ రెడ్డి,జగనాదం, సందాని, దేవారెడ్డి,జయచంద్ర, కేశవులు, మనోవ, భూపతి, సోమశేఖర్,కేశవులు శెట్టి,సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యం

విశాలాంధ్ర-కోట:- రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో 130 స్థానాలు సాధించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావటం తథ్యమని కేంద్ర మాజీ మంత్రి చింత మోహన్ పేర్కొన్నారు. మండలపరిధిలోని తిన్నెలపుడిగ్రామంలోమంగళవారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీపై మగ్గు చూపుతున్నారని,అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్తోనే సాధ్యమన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్లో 130 స్థానాలను కైవసం చేసుకుంటుందని జోష్యం చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దళితులకు అన్యాయం చేశారని 10 సంవత్సరాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టించలేదన్నారు. మండలంలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ హయాంలో తీసుకువచ్చిన దుగరాజపట్నం ఓడరేవును చంద్రబాబు నాయుడు అడ్డుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అన్ని రంగాల అభివృద్ధితో పాటు నిరుద్యోగ సమస్య రూపుమాపేందుకు అనేక చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జన క్షేత్రంలో జగనన్నకు జేజేలు

గడప గడపలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి ఆత్మీయ స్వాగతం

విశాలాంధ్ర - చంద్రగిరి: గడచిన నాలుగున్నరేళ్ల కాలంలో సుమారు రూ.4.21లక్షల కోట్లు వివిద రకాల సక్షేమ పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలకు అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్ల జనం జేజేలు పలుకుతున్నారని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పేర్కొన్నారు. చంద్రగిరి మండలం నరశింగాపురం పంచాయతీలో మంగళవారం గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించిన ఆయనకు గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ జాబితాలను లబ్ధిదారులకు అందించి మరోసారి సంక్షేమ సారథి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని, చంద్రగిరిలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించాలని అభ్యర్థించారు. హర్షిత్ రెడ్డి కోరిక మేరకు స్థాని ప్రజలు జగనన్న పట్ల జేజేలు పలుకుతూ తమకు అందించిన సంక్షేమ పథకాలతో ఆనందాన్ని పంచుకున్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ఎవ్వరికి ఏ అవసరం వచ్చినా వాలంటీర్ల సాయంతో గుమ్మం వద్దకే సేవలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న మాత్రమే అన్న విషయాన్ని ప్రజలు గుర్తించుకోవాలన్నారు. ప్రభుత్వం తరపున ఇచ్చిన అనేక సంక్షేమ పథకాలను గుమ్మం ముందుకు వచ్చి ఇవ్వడం పట్ల స్థాని ప్రజలు కూడా అభినందనీయమంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా చంద్రగిరి నియోజక వర్గ పరిధిలోని అన్ని గ్రామాలను ప్రగతి పథంలో పరుగెత్తించడంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పడిన కష్టం అంతా ఇంతా కాదన్నారు. అడగకుండానే అన్నీ ఇచ్చే నాయకుడు దొరకడం నిజంగా చంద్రగిరి ప్రజలు చేసుకున్న పుణ్యమంటూ పలువురు మహిళలు తమ అభిప్రాయాలను బహిరంగంగా వ్యక్తం చేశారు. కరోనా సమయంలో చేసిన మేలును మరవలేమని, తప్పకుండా ఆయన కొడుకు మోహిత్ రెడ్డిని గెలిపించుకుంటామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పురుషోత్తమ నాయుడికి పులివర్తి నాని దంపతుల నివాళి

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని ఆదినపల్లె గ్రామానికి చెందిన పురుషోత్తమ నాయుడికి పులివర్తి నాని దంపతులు నివాళులర్పించారు. పురుషోత్తమ నాయుడు అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పులివర్తి నాని ఆయన సతీమణి పులివర్తి సుధా రెడ్డిలు మంగళవారం ఆదినపల్లెలోని పురుషోత్తమ నాయుడు ఇంటికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు టిడిపి జనసేన నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

దాసరి సాధికార సమితి ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర- పలమనేరు : చిత్తూరు పార్లమెంట్ పలమనేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ మంత్రి ఎన్. అమర్ నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో దాసరి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ లి తుపాకుల అప్పారావు దాసరి సాధికార సమితి రాష్ట్ర మెంబర్ ఇమ్మడిచెట్టి వెంకటేశ్వర్లు దాసరి సాధికార సమితి రాష్ట్ర మెంబర్ గోవిందు. చంద్రశేఖర్ సారథ్యంలో టిడిపి పార్టీ ఆఫీసు లో మంగళవారం దాసరి సాధికార సమితి ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో దాసరి పార్లమెంట్ కన్వీనర్ లు గోవిందు సుబ్బయ్య, కోలా జయచంద్ర, మాజీ ఎంపిపి మురళి, జనసేన నాయకులు చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ ఇన్చార్ ఇఓ ధర్మారెడ్డిని బదిలీ చేయాలి: టిడిపి

విశాలాంధ్ర- చిత్తూరు: రాష్ట్ర వ్యాప్తంగా ఐఏఎస్ అధికారులని ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగున్నర సంవత్సరాలుగా టీటీడీలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అడిషనల్ ఈవోగా పూర్తి అదనపు బాధ్యతలలో కొనసాగుతున్న ధర్మారెడ్డిని ఎందుకు బదిలీ చేయడం లేదని తెలుగుదేశం పార్టీ నాయకులు సూటిగా ప్రశ్నించారు మంగళవారం చిత్తూరులోని జిల్లా టిడిపి కార్యాలయంలో పలుగు టిడిపి నేతలు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పంచాయతీ సెక్రెటరీ నుండి ప్రిన్సిపల్ సెక్రెటరీ వరకు బదిలీలు జరుగుతున్నాయి, కానీ ఒక్క ధర్మారెడ్డికి మాత్రమే బదిలీలు వర్తించవా అని నిలదీశారు! ఎన్నికల విధులకు ప్రత్యక్షంగా సంబంధం లేకపోయినప్పటికీ కూడా ఒకే రాష్ట్రంలో ఒకే చోట నాలుగున్నర సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ధర్మారెడ్డి పైన రాష్ట్ర ప్రభుత్వానికి అంత ప్రేమ ఎందుకని ప్రశ్నించారు. కేంద్ర సర్వీసులో నుండి డిప్యూటేషన్ పైన తెచ్చుకున్న ధర్మారెడ్డి పైన ఎందుకంత పక్షపాతం చూపిస్తున్నారుసీఎం జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులు మేధావులు అందుబాటులో ఉండగా కేవలం ఒక ధర్మారెడ్డిని మాత్రం బదిలీ చేయకుండా టీటీడీ ఈవో గా అదనపు బాధ్యతలతో ఒకే చోట ఎలా నియమించారని ప్రశ్నిస్తున్నాం. రాష్ట్రంలో ఎక్కడ కూడా ఏ ఎస్పీని గానీ ఏ కలెక్టర్ గాని రెండు సంవత్సరాల కన్నా ఎక్కువగా ఒకే చోట, ఒకే జిల్లాలో పెట్టడం లేదు .మరి అటువంటిది ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూధార్మిక క్షేత్రంలో టీటీడీ ఈవోగా ధర్మారెడ్డి కనీసం అర్హత లేకపోయినా నాలుగు సంవత్సరాలు ఎలా కొనసాగించగలుగుతున్నారు. జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని అన్నారు .టీటీడీ ఈవో ధర్మారెడ్డి పైన పత్రికలలో టీవీలలో అనేకమైనటువంటి కథనాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల జరిగే సందర్భంలో రాష్ట్రంలో గనుక కొనసాగితే ఎన్నికల పైన ఎన్నికలు నిర్వహించే అధికారుల పైన తీవ్ర ప్రభావం చూపించగలరు. కావున ధర్మారెడ్డిని తక్షణం కేంద్ర సర్వసుకి పంపించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి నేత సప్తగిరి ప్రసాద్ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, టిడిపి నాయకులు ధరణి ప్రకాష్, ఐటిడీపీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ యోన, ఎస్సీ సెల్ నాయకులు కరణ్ ,బాలాజీ తదితరులు పాల్గొన్నారు .

కొమ్మినేని రామ్మోహన్ నాయుడుకి నివాళులర్పించిన పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం పరిధిలోని కొటాల గ్రామానికి చెందిన కొమ్మినేని రామ్మోహన్ నాయుడు మృతి చెందిన విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న చిత్తూరు జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నాయకులతో కలిసి కొమ్మినేని రామ్మోహన్ నాయుడు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నానితో పాటు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి ... జగనన్నకే మళ్లీ పట్టం కట్టండి

ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలు 99శాతం అమలు: చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - పాకాల : సంక్షేమ సారథి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే వచ్చే ఎన్నికలలో మళ్లీ పట్టం కట్టాలని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం పాకాల మండలంలోని దామలచెరువు , పుది పట్ల బయలు, వల్లివేడు , రమణయ్య గారి పల్లి గ్రామ సచివాలయాల పరిధిలో మళ్లీ రాష్ట్రానికి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో పార్టీ పతాకాన్ని , పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి ,అందించిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బోర్డులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ ప్రభుత్వం వల్ల మీకు మంచి జరిగి ఉంటేనే మాకు ఓటేయండి అంటూ ధైర్యంగా ప్రజలను కోరిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. గత ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99% అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం, ప్రతి ఇంటికి జగనన్న పాలనలో లబ్ధి చేకూరిందని విద్యార్థుల మొదలు రైతులు, మహిళలు , వృద్ధుల వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందని వారుండరన్నారు. అభివృద్ధి విషయానికి వస్తే ప్రతి గ్రామంలోనూ సిమెంట్ రోడ్లు , గ్రామ సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాల భవనాలు ,సమావేశ మందిరాలు, ఆరో వాటర్ ప్లాంట్లు , పాఠశాలలు , జగనన్న కాలనీలలో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఇంతలా అభివృద్ధి , సంక్షేమ పథకాలను అమలు చేసిన జగనన్నకే వచ్చే ఎన్నికల్లో మరల పట్టం కట్టాలని ప్రజలను కోరారు. ఇక చంద్రగిరి నియోజకవర్గ విషయానికి వస్తే గత 40 ఏళ్లలో జరగని అభివృద్ధి ఈ ఐదేళ్లలో జరిగిందన్నారు. నిబద్ధతకు మారుపేరు తన తండ్రి , చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం కోసం ఎంతో కష్టపడి పాకాల మండలాన్ని తుడా పరిధిలో కి తీసుకొని వచ్చి తుడా నిధులతో మండలంలో అనేక కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగేలా చూశారన్నారు. నియోజకవర్గ ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావించి కరోనా వంటి విపత్కర పరిస్థితులలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇంట్లో కంటే ప్రజల్లోనే ఎక్కువగా గడిపారన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం రెండు కోవిడ్ సెంటర్లను ఏర్పాటు చేయడమే కాకుండా మెడిసన్లు , కూరగాయలు ,పండ్లు , కోడిగుడ్లు , నిత్యవసర వస్తువులను అందించారన్నారు . నియోజకవర్గ వ్యాప్తంగా జరిగే పెళ్లిళ్లకు తన సొంత నిధుల తో పెళ్లి కానుకలు అందజేస్తున్నారని , పండుగల సందర్భంగా కానుకలు పంపిణీ చేస్తున్నారన్నారు. తాను కూడా తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ తండ్రికి తగ్గ తనయుడుగా పనిచేస్తానని వచ్చే ఎన్నికలలో తనను ఆదరించి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం , వైస్ ఎంపీపీ నాగూర్ బి రహీం ,సర్పంచులు , ఎంపీటీసీలు , వైకాపా నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలోనే ప్రజల ఆరోగ్యం సురక్షితం :కళ్యాణ్ భరత్

విశాలాంధ్ర–చౌడేపల్లి : మండలం లోని చారాల గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా యం.పి.పి. రామమూర్తి , హాస్పిటల్ అభివృద్ధి కమిటి చైర్మన్ కళ్యాణ్ భరత్, సింగిల్విండో అధ్యక్షులు రవిచంద్రారెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా యం.పి.పి గాజుల రామ్మూర్తి మాట్లాడుతు ప్రజలు ఆరోగ్యం గా ఉండాలని , ప్రభుత్వ సేవలు వినియోగించు కోవాలి అని అన్నారు, ఇదే నేపద్యంలో హాస్పిటల్ చైర్మన్ కళ్యాణ్ భరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా జగన్మోహన్ రెడ్డి హయాంలో వైద్య సేవలు ప్రజలకు అందుతున్నాయని అన్నారు, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పుంగనూరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ని ప్రజలకు వివరించి రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు మీద ఓటు వేసిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించి , జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిని చేసుకొని మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకొని వాలని కోరారు. సింగిల్విండో అధ్యక్షులు రవిచంద్రా రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా జగన్ అన్న ప్రభుత్వం ప్రజలకు మంచి చేసిందినని ఇదే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు , ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విజయ కుమారి, ఓబుల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లత,కార్యదర్శి మోహన్,సచివాలయ సిబ్బంది, యం.పి.టి.సి శ్రీరాములు, వైద్య అధికారులు, డా"పవన్ కుమార్ మరియు, డా పూజ,యం.ఎల్.హెచ్.పి లు,నాయకులు రవికుమార్,వరదన గోవిందయ్య, పెద్దన్న, ఆశకార్యకర్తలు, వాలంటీర్లు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జాతిపితకు ఘన నివాళి

విశాలాంధ్ర–చౌడేపల్లి : సత్యము, అహింస లు గాంధీ నమ్మి ఆచరించిన సిద్ధాంతాలు. జాతిపిత మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా హై స్కూల్ వీధి నందు ఉన్న మహాత్మా గాంధీజీ విగ్రహానికి వాసవి - వనిత క్లబ్ ఆధ్వర్యంలో పూల మాలలేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి వాసవి క్లబ్ వనిత క్లబ్ అధ్యక్షులు రామకుమార్, ఉషారాణి కార్యదర్శులు శ్రీనాథ్ కోశాధికారులు లోకేష్, లలిత కుమారి దిండుకుర్తి సునీత సభ్యులు హాజరయ్యారు.

కలంకారీ కార్మికుల దయనీయ దుస్థితి

పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం

- జనసేన విజయయాత్రలో వినుత కోటా

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : కలంకారీ కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉందని, వైసిపి ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోవడం లేదని శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ఛార్జి వినుత కోటా తెలిపారు. జనసేన విజయ యాత్ర - ఏపి నీడ్స్ పవన్ కళ్యాణ్ కార్యక్రమం 48 వ రోజు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారంను వినుత కోటా మంగళవారం నిర్వహించారు. శ్రీకాళహస్తి మండలం, రాచగున్నేరి పంచాయతీ, కొళ్ల ఫారం, ఏర్పేడు మండలం ,మేర్లపాక పంచాయతీ , కొత్త కండ్రిగ , గ్రామాలలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించారు. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను తెలియజేశారు. ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదుసుధన్ రెడ్డి చేస్తున్న అవినీతి,అక్రమాలను , దోపిడీలను వివరించారు. రానున్న ఎన్నికల్లో జనసేన ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామంలో మౌలిక వసతులు అస్సలు లేవు, సి సి రోడ్డు కూడా వేయలేదని, స్ట్రీట్ లైట్లు లేవు, డ్రైనేజ్ కాలువల నిర్మాణం అస్సలు లేదని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం వచ్చిన 6 నెలల్లో సమస్యలు పరిష్కరిస్తామని వినుత ప్రజలకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, జనసైనికులు అశోక్, నాయకులు , తోట గణేష్, కావలి శివకుమార్ , పేట చంద్ర శేఖర్ , రవి కుమార్ రెడ్డి , పేట చిరంజీవి, లక్ష్మి , రాజ్య లక్ష్మి, కవిత, సురేష్ , రాజేష్ , గురవయ్య, జ్యోతి రామ్, హేమంత్ గౌడ్ , జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి:భూమన

ముత్యాల రెడ్డి పల్లెలో ఘనంగా వైఎస్సార్ ఆసరా వారోత్సవాలు -జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన అక్క చెల్లెమ్మలు

విశాలాంధ్ర - తిరుపతి: టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ఆధ్వర్యంలో... స్థానిక ముత్యాల రెడ్డిపల్లెలో మంగళవారం సాయంత్రం వైఎస్సార్ ఆసరా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి డ్వాక్రా సంఘాల అక్క చెల్లెమ్మలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వాక్రా సంఘాల ప్రతినిధులను ఉద్దేశించి భూమన కరుణాకర రెడ్డి ప్రసంగించారు. గత ఎన్నికల్లో అక్క చెల్లమ్మల డ్వాక్రా రుణాలను నాలుగు విడతలుగా మాఫీ చేస్తామని వాగ్దానం చేసిన జగనన్న.అధికారం లోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. అక్క చెల్లెమ్మలకు వైఎస్సార్ ఆసరా కింద రాష్ట్ర వ్యాప్తంగా 35 వేల కోట్ల రూపాయలు..నేరుగా వారి ఖాతాల్లోనే జమ చేశారని తెలిపారు. తిరుపతిలోనే 126 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. అంతే కాకుండా సంక్షేమ పథకాల ద్వారా మూడు లక్షల నలభై వేల కోట్ల రూపాయలు నేరుగా మీ ఖాతాల్లో జమ చేశారని చెప్పారు. ధనికులపై వేసిన పన్నులను పేద అక్క చెల్లెమ్మల సంక్షేమానికే ఖర్చు చేస్తున్నారని తెలిపారు.మరో 75 రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు రాబోతున్నాయని తెలిపారు. ఓ పక్క పేదలు, మరో పక్క చంద్రబాబు పవన్ కల్యాణ్ కూటమికి మధ్య ఈ ఎన్నికల్లో యుద్ధం జరగనుందని అన్నారు. ఈ ఎన్నికల్లో తడబడ కుండా, పొరబడకుండా, ఆపై ఇబ్బంది పడకుండా ఓటు వేయాలని అప్రమత్తం చేశారు. జగనన్నకు ఓట్లు వేస్తే పేదలు విజయం సాధిస్తారని తెలిపారు. మరింత గొప్పగా జగనన్న సంక్షేమ పథకాలు అమలు చేస్తారని భూమన తెలిపారు.జగనన్న ఆశీస్సులతో తిరుపతి ని దేశం లోనే ఓ ఆదర్శ నగరంగా తీర్చిదిద్దామని అన్నారు. చంద్రబాబు దుర్మార్గపు పాలనను గుర్తుచేసుకోవాలని భూమన విజ్ఞప్తి చేశారు.

స్మశాన వాటిక మట్టి తరలింపును అడ్డుకున్న దళితులు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : స్మశాన వాటికలో మట్టిని తరలిస్తున్న అగ్రవర్ణాలను అడ్డుకున్న దళితులు ఈ సంఘటన మండలంలోని గాజులు పెళ్లూరులో మంగళవారం చోటు చేసుకున్నది.అలసిసొలసిన మానవ జీవిత మనుగుడు నానాటికి దిగజారిపోతున్న నేపథ్యంలోమానవుడి జీవిత గమనంలో చివరి మజిలీ చావు. ఎన్నో కష్టసుఖాలను దుఃఖాలకు లోనై అలసిపోయిన శరీరం చివరకు స్మశానవాటికకు చేరుకుంటుంది. అటువంటి అంతిమ సంస్కారాలు నోచు కొండా గాజుల పెళ్లూరు గ్రామంలోని అగ్రవర్ణాల వారు దళితుల స్మశాన వాటికను వారి అవసరాలకు మట్టిని ఆక్రమంగా తరలిస్తున్నారు . దీనిపై విషయం తెలుసుకున్న దళితులు వర్గాలు వారిపై దుర్భాషలాడుతూ పరస్పర దాడులకు పాల్పడే విధంగా వివాదం చోటుచేసుకుంది. దీనిపై అగ్రవర్ణాల వారిని ప్రశ్నించగా గ్రామంలోని ధనికులు దళితులు చిన్నచూపు చూస్తూ స్మశానానికి దారి లేకుండా ముళ్ల కంచ అడ్డవేశారు. దీనిపై దళితులు గ్రామాన్ని కూడా వేసి న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామ పెద్దలతో చర్చలు జరుపుతున్నారు. దళితుల స్మశానాలను కూడా అగ్రవర్ణాలు దౌర్జన్యానికి పాల్పడడం అన్యాయమని దళితులు వాపోతున్నారు.

యాదవులకు పదవులు ఇచ్చామని చెప్పడం బాధాకరం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో యాదవ్ సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వరరావు యాదవ్ మరియు యాదవ సాధికార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ సత్తు మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ వైకాపా యాదవ్ సమ్మేళనం నిర్వహించి యాదవులకు పదవులు ఇచ్చామని చెప్పడం చాలా బాధాకరం అసలు బీసీలు మరియు యాదవులను రాజకీయంగా అనిచి వేసింది వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు అయినా కొలుసు పార్థసారథి, కనిగిరి మధుసూదన్ యాదవ్, జంగా కృష్ణమూర్తి మరియు వంశీకృష్ణ యాదవ్ యాదవులను ఎమ్మెల్యేలుగా పోటీ చేయకుండా వారి స్థానాల్లో జగన్ రెడ్డి సామాజిక వర్గ నేతలకు ఇవ్వడం అంటేనే యాదవులను మోసం చేయడం కాదా అని విమర్శించారు.2019 సార్వత్రిక ఎన్నికల్లో జగన్ రెడ్డి ఒక్క ఛాన్స్ అని చెప్పి బీ.సీ లను మరియు యాదవులను ఓట్లకోసం దండుకొని ఈ నాలుగున్నర సంవత్సర కాలంలో అనేకమంది యాదవ సోదరులపై అక్రమ కేసులు బనాయించడం చాలా దుర్మార్గమని చెప్పారు. ఇప్పటికైనా బీ.సీ.లు మరియు యాదవ సోదరులు మేలుకొని ఈ వైకాపా దుర్మార్గ పాలనను ఎండగట్టి రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని గెలిపించి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రి చేసుకోవాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలుగొన్న బీ.సీ మరియు యాదవ నాయకులు అయిన జగన్నాథం, లోకనాథం యాదవ్, బాలరాజు మరియు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాత మున్సిపల్ ఆఫీస్ దగ్గర ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో సర్పంచ్ల డిమాండ్లపై నిరసన దీక్ష కార్యక్రమంలో సంఘీభావం తెలపడం జరిగింది.

నాటు సారా స్థావరాలపై మెరుపు దాడులు



విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలోని ఎస్ఐ రామ్మోహన్ కి అందిన సమాచారం మేరకు ఈరోజు రాసిన పల్లి గ్రామం సరిహద్దుల్లో అటవీ ప్రాంతంలో తమ సిబ్బందితో కలిసి వెళ్లి దాడులు చేయగా సారా తయారైన సారాను 50 లీటర్లను తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసు సిబ్బంది ఇందులో ఇంద్రాణి వారి కుమారులు అజయ్ విజయులు ఉన్నారు,ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సొంత ఇళ్లకు స్టిక్కర్లు వేసుకునేందుకు అనుమతివ్వాలి

ప్రభుత్వ స్థలంలో వేస్తే రుసుము చెల్లిస్తాం - పులివర్తి నాని

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలంలో టీడీపీ కార్యకర్తలు స్వచ్ఛందంగా తమ సొంత స్థలాలలో, సొంత ఖర్చులతో పోస్టర్లను, బ్యానర్లను, స్టిక్కర్ల ను వారి ఇండ్లకు వేసుకోవటానికి అనుమతివ్వాలని ఎంపీడీవో రమేష్ బాబు కు మంగళవారం చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు అన్ని పార్టీలకు సమన్యాయం కల్పించాలని కోరారు. అధికార పార్టీకి పంచాయితీ కార్యదర్శులు తొత్తులుగా వ్యవహరిస్తూ టిడిపి నాయకులు కార్యకర్తలు సొంత ఇండ్లపై స్వస్థలాలపై ఏర్పాటు చేసుకున్న బ్యానర్లు,స్టికర్లలు పోస్టర్లను తొలగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.పంచాయితీ రాజ్ చట్టం ప్రకారం రుసుం చెల్లించడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. టిడిపి నాయకులు కార్యకర్తలు తమ ఇండ్ల పై స్వస్థలాలపై పోస్టర్లు, బ్యానర్లు, స్టికర్లలు అతికించడానికి వెసులుబాటు కల్పించాలని కోరారు.ప్రభుత్వ స్థలాలలో ప్రజలకు ఎలాంటి అవరోధం లేకుండా ఏవైనా బ్యానర్లు గాని పోస్టర్లు కానీ వేస్తే దానికి అవసరమయ్యే రుసుము వసూలుకు నోటీసులు ఇవ్వాలన్నారు.వాటికి నిర్ణయించిన రుసుము చెల్లించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఆ విధంగా కాకుండా అధికార పార్టీ ఒత్తిడిలకు తలొగ్గి, అత్యుత్సాహం ప్రదర్శిస్తే తాము కూడా ఆందోళనకు పూనుకుంటామన్నారు.రాజకీయ పార్టీలు తమకు నచ్చిన విధంగా ప్రచారం చేసుకుని అవకాశాన్ని ఎవరు అడ్డుకోవటానికి వీలు లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి,పార్టీ నాయకులు వేమూరు మధు, వైకుంఠ శ్రీధర్ నాయుడు,నాగూర్ శ్రీనివాసులు, బిరుదాల బాస్కర్ రెడ్డి, ఈశ్వరయ్య,గోపి,కాయం వెంకటేష్, తిరుచానూరు కిషోర్ రెడ్డి,మధు శేఖర్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16న తిరుమలలో రథసప్తమి

- ఒకే రోజు ఏడు వాహనాలపై భక్తులను కటాక్షించనున్న శ్రీ మలయప్ప

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్:సూర్య జయంతి సందర్భంగా ఫిబ్రవరి 16వ తేదీన తిరుమలలో రథసప్తమి పర్వదినం జరుగనుంది. ఈ సందర్భంగా ఏడు వాహనాలపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు.పవిత్రమైన మాఘ మాసంలో శుక్ల పక్ష సప్తమి తిథిని రథ సప్తమి లేదా మాఘ సప్తమి అని పిలుస్తారు. ఈ పరమ పవిత్రమైన రోజున శ్రీ సూర్యదేవుడు జన్మించాడని, ప్రపంచం మొత్తానికి జ్ఞానం ప్రసాదించాడని వేదాల ద్వారా తెలుస్తోంది. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని భారీ సంఖ్యలో తిరుమలకు విచ్చేసే భక్తుల కోసం టీటీడీ విస్తృతమైన ఏర్పాట్లు చేస్తోంది. రథసప్తమిని మినీ బ్రహ్మోత్సవాలు అని కూడా అంటారు.వాహనసేవల వివరాలు :తెల్లవారుజామున 5.30 నుంచి 8 గంటల వరకు(సూర్యోదయం ఉదయం 6.40 గంటలకు) – సూర్యప్రభ వాహనం ఉదయం 9 నుంచి 10 గంటల వరకు – చిన్నశేష వాహనంఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు – గరుడ వాహనం మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు – హనుమంత వాహనం మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు – చక్రస్నానం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు – కల్పవృక్ష వాహనంసాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు – సర్వభూపాల వాహనం రాత్రి 8 నుంచి 9 గంటల వరకు – చంద్రప్రభ వాహనఆర్జిత సేవలు రద్దు :ఈ పర్వదినం కారణంగా ఆలయంలో నిర్వహించే కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది. కాగా, సుప్రభాతం, తోమాల, అర్చన ఏకాంతంలో నిర్వహిస్తారు.

టిడిపిని ఆదరించి బొజ్జల సుధీర్‌రెడ్డికి మద్దతివ్వండి

ఇంటింటికి మీ బొజ్జలలో బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి, బొజ్జల సుధీర్‌రెడ్డికి మీ మద్దతు ఇవ్వాలని ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో బొజ్జల రిషితారెడ్డి ప్రజలను అభ్యర్థించారు. మంగళవారం శ్రీకాళహస్తి మండలం, వెడం, గుంటక్రింద పల్లి గ్రామాల నందు ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్ధించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి వెడం, గుంటక్రింద పల్లి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. భారీ గజ మాల వేసి, మంగళ హరతులతో వార్డు నాయకులు, ప్రజలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కామేష్ యాదవ్, క్లస్టర్ బత్తిరెడ్డి, యూనిట్ దొరరాజ్ రెడ్డి, బత్తయ్య,చెంచయ్య నాయుడు, రవీంద్రనాద్ రెడ్డి, కృష్ణ యాదవ్, యువరాజ్, శ్రీనివాసులు, చంద్ర, శ్రీరాములు రెడ్డి, ముని రెడ్డి, జయశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, భాస్కరయ్య, పట్టాభి, శంకరయ్య, వెంకటేష్, మూర్తి, రాజశేఖర్, పెద్దబ్బా, కృష్ణ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, చంద్ర, శేఖర్, మణి, మునయ్య, మురగయ్య, శ్రీనివాసులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రసాభసాగా మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-కోట: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశం రసా భసాగ ముగిసింది. ఎంపీపీ దాసరి అంజమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలో జరిగిన వివిధ శాఖలకు సంబంధించి అధికారులు తమ శాఖలలో జరిగిన పురోగతిని సభ దృష్టికి తీసుకువచ్చారు. తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ షేక్ షంషుద్దీన్ దారా సురేష్, మండలంలోని మంచినీటి సమస్యపై అలాగే జగనన్న కాలనీల నిర్మాణాలపై అధికారులను నిలదీశారు.దీంతోఅధికారులు స్పందిస్తూ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.అయితే నెల్లూరుపల్లి కొత్తపాలెంకు చెందిన తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ నారాయణ కాంట్రాక్ట్ వర్క్ లకు సంబంధించిన ఆర్డర్స్ ఉన్నప్పటికీ అధికారులు తమకు ఎటువంటి పనులను కల్పించడంలేదని అధికారులను నిలదీయడంతో సమావేశంలో ఉన్న వైకాపా ఎంపీటీసీ షేక్ మెబీన్ భాషా కలుగజేసుకోవడంతో టీడీపీ నాయకులు కూడా తిరగపడడంతో కొద్దిసేపు గందరగోళ పరిస్థితి ఏర్పడింది దీంతో అధికారులు వారి ఇరువురికి సర్ది చెప్పడంతో వాగ్వివాదం ముగిసింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పద్మావతి,ఎంపీడీవో భవాని,వివిధశాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత - వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మద్యం అక్రమంగా తీసుకు వెళ్తున్న మద్యం సిసాలు ను స్వాధీనం చేసుకొని వ్యక్తిని అరెస్టు చేసిన నట్లు ఎస్సై వెంకట నరసింహ మంగళవారం పాత్రికేయులకు తెలియజేశారు పూర్తి వివరాలతో ఆయన మాట్లాడుతూ మండలంలోని బంగ్లాతోట గ్రామానికి చెందిన రమేష్ అక్రమంగా తీసుకు వెళుతున్న మద్యం సీసాలను 10వ మైలు గ్రామం వద్ద అతని అదుపులోకి తీసుకొని విచారించగా గ్రామాల్లో బెల్ట్ షాప్ నిర్వహణ ద్వారా అమ్మకాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం అందించారు. అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈయన వెంట కానిస్టేబుల్ రేగన్, నరేష్ లు ఉన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు ప్రోత్సహిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై వెల్లడించారు.

గాంధీజీ సేవలు చిరస్మరణీయం

-డాక్టర్ బత్తెయ్యనాయుడు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: భారత జాతిపిత మహాత్మాగాంధీ సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సముద్రాల బత్తెయ్యనాయుడు అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మహాత్మాగాంధీ 76వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బత్తెయ్యనాయుడు మాట్లాడుతూ గాంధీజీ సత్యం, అహింస అనే ఆయుధాలతో స్వాతంత్రాన్ని సాధించారన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన గాడ్సే గాంధీని హత్య చేశారన్నారు. ఇందుకు ప్రస్తుతం ఉన్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ వారే కారకులన్నారు. వీరు మతతత్వాన్ని రెచ్చకొడుతూ సమాజానికి అన్యాయం చేస్తున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం బలహీన వర్గాలను పక్కనపెట్టి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తోందన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను బీజేపీ కార్యకర్తలు అస్సాంలో అడ్డుకోవడం శోచనీయ మన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో బీజేపీకి ఓటు వేస్తే దేశంలో ప్రజాస్వామ్యం అంతరిస్తుందన్నారు. ప్రజలు ఆలోచించి మోదీని గద్దె దింపాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ శేఖర్, వెంకట ముని, గోపి, శివయ్య, నాగూరయ్య, వీర రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాస్ సంఘ సభ్యులకు ఆడిట్ పై అవగాహన

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: రాష్ట్రీయ సేవాసమితి పొదుపు సంఘాల సభ్యులకు మంగళవారం ఆడిట్ పై అవగాహన కల్పించారు. రాస్ పొదుపు సంఘాల సంచాలకులు వి. నాగరాజు సూచనల మేరకు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి యేటా అంతర్గత ఆడిట్ విభాగం ద్వారా ఆడిట్ చేసి ప్రతి సంఘానికి ఆడిట్ రిపోర్ట్ అందిస్తారు. ఇందులో భాగంగా ఈ ఏఢాది కూడా చేశారు. శ్రీకాళహస్తి శాఖలో ఉన్న ఎనిమిది క్లస్టర్ల నుంచి 565 సంఘాలు. 6,717 మంది సభ్యులకు సంబంధించి అంతర్గత ఆడిట్ విభాగ మేనేజర్ బాలాజీ రెడ్డి ఆధ్వర్యంలో ఆడిట్ నిర్వహించారు. ప్రతి సంఘానికి ఇద్దరు లీడర్లను పిలిపించి ఆడిట్ రిపోర్టులను అందించి పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.వెంకటేష్ మాట్లాడుతూ అన్ని సంఘాల సభ్యుల లెక్కలన్నింటిని అందరి సమక్షంలో పారదర్శకంగా ఆడిట్ చేశామన్నారు. సంఘాల అభివృద్ధికి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, వినోద్ , రాజేశ్వరి, గౌతమి, జయలలిత, జయంతి, స్వరూప, జోష్ణ, నాగలక్ష్మి, పల్లవి, సబ్నా, మీనా, విజయలక్ష్మి , హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

రహదారి భద్రతపై పాఠశాల, కళాశాల బస్సు డ్రైవర్లకు అవగాహన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా మోటార్ వాహన తనిఖీ అధికారి వారి కార్యాలయం శ్రీకాళహస్తి నందు పాఠశాలల, కళాశాలల బస్సు డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన సదస్సు వాహన తనిఖీ అధికారి నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు మాట్లాడుతూ స్కూలు బస్సులు నడిపే డ్రైవర్లు అందరూ చాలా అప్రమత్తతో నడిపి విద్యార్థులను క్షేమంగా వారి గమ్య స్థానాలకు చేర్చాలని తెలిపారు. అలాగే వాహనాన్ని మితిమీరిన వేగంతో నడపడం కానీ, మద్యం గాని మత్తుపదార్థాలు గానీ సేవించి వాహనాలు నడుపరాదని, వాహనం నడిపేటప్పుడు ఎటువంటి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్ వాడరాదని సూచించారు. రవాణా శాఖ వారు నిర్దేశించిన విధంగా ప్రతి స్కూలు బస్సు నందు ఒక అటెండర్ కచ్చితంగా ఉండాలని అతను విద్యార్థులు బస్సు దిగినప్పుడు అలాగే బస్సు ఎక్కినప్పుడు వారికి సహాయపడుతూ బస్సు డోర్ ని సరిగా లాక్ చేసి ఉంచాలని తెలిపారు. విద్యార్థులు బస్సు దిగినప్పుడు విద్యార్థులను వారి తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించవలసిన బాధ్యత అటెండర్ దే అని చెప్పారు. పాఠశాలల యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు, బస్సు సిబ్బంది బాధ్యత వహించినప్పుడే విద్యార్థులు క్షేమంగా ఉంటారని తెలియజేశారు. అవగాహన సదస్సు అనంతరం శ్రీ శుక బ్రహ్మ ఆశ్రమం, శ్రీకాళహస్తి వారి సహకారంతో డ్రైవర్లు అదరికీ కంటి పరీక్షలు నిర్వహించారు.

గోశాలకు పశు గ్రాసం విరాళం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలకు మంగళవారం తిరుపతి వాస్తవ్యులు కె. రాజగోపాల్ తన మిత్రుల ద్వారా రూ. 21వేలు విలువ చేసే పశుగ్రాసం విరాళంగా అందజేశారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ పశుగ్రాసం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గోశాల ఇంచార్జ్ సురేష్ రెడ్డి, వెంకటరమణ, కళ్యాణ్ కృష్ణ, కార్తీక్ రెడ్డి, కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ బాటలో నడుద్దాం: సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: భారత జాతిపిత మహాత్మాగాంధీ బాటలో నడుద్దామని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం జాతిపిత గాంధీజీ 76వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... సత్యం, అహింస అనే ఆయుధాలతో గాంధీజీ భారతావనికి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు. ఇదే మార్గంలో మనం కూడా పయనించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు విజయకుమార్, దశరథాచారి, కంఠా రమేష్, గుర్రప్పశెట్టి, దారా పాండు, మునిరాజా యాదవ్, బుజ్జి, రామచంద్రయ్య, వెంకటేశ్వరచౌదరి పాల్గొన్నారు.

వైసిపి ఐటి వింగ్ జాయింట్ సెక్రటరీగా చందు రాయల్

తిరుమలలో ఘనంగా సత్కారం

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: వైఎస్ఆర్సిపి ఐటీ వింగ్ జాయింట్ సెక్రటరీగా పదవి పొందిన చందు రాయల్ ని ఘనంగా సత్కరించిన తిరుమల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు రాచవేటి చిన్న ముని, వైఎస్ఆర్సిపి ఐటీ వింగ్ జాయింట్ సెక్రెటరీ చందు రాయల్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవి వచ్చిన సందర్భంగా టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ని అలాగే తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల్లో బాబు తిరుగుతుంటే జగన్ కి వణుకు

విశాలాంధ్ర - తిరుపతి : ప్రజాసభలలో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొంటూ.ప్రజా సంక్షేమాలను వెల్లడిస్తుంటే సీఎం జగన్మోహన్ రెడ్డికి వణుకు పుట్టుకొస్తున్నదని తెలుగుదేశం నాయకులు ఓట్ల సురేంద్ర నాయుడు , ఆర్సీ మునికృష్ణ , మహేష్ యాదవ్, ఆర్పి శ్రీనివాసులు, శ్రీధర్, జగన్నాథం, వెంకట్రెడ్డి , ధనంజయులు విమర్శించారు... తిరుపతి ప్రెస్క్లబ్లో మంగళవారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ.సీఎం జగన్ కు సుప్రీంకోర్టులో చెంపపెట్టు పడిందని తెలియజేశారు. వైకాపా పతనం మొదలైందని చెప్పారు.రానున్నది పవన్ , చంద్రబాబుల నీతి వంతమైన పాలన అంటూ కొనియాడారు. జగన్ సొంత ఎమ్మెల్యేలే ఆయనకు దూరమయ్యారన్నారు. జగన్ చెప్పిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమయ్యారని,ఆయన పాలనలో దోపిడీ , అవినీతి , భూకబ్జాలు , నకిలీ మద్యం ద్వారా ప్రజలు భయాందోళనకు గురి అవుతారని, రానున్నది జనసేన , టిడిపిలో పాలన అని కొనియాడారు.

జగన్‌ది తిరోగమన పాలన:నరసింహ యాదవ్

విశాలాంధ్ర - తిరుపతి : వైసీపీ గత ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని , రాష్ట్రం అప్పుల ఊబిలో మునిగిపోయిందనితెలుగుదేశం తిరుపతి పార్లమెంట్ ఇంచార్జ్ నరసింహ యాదవ్ ఆరోపించారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో మంగళవారం మీడియా ముందు టిడిపి నాయకులు సింగంశెట్టి సుబ్బరామయ్య , జగన్నాథం , సత్తు మధుసూదన్ యాదవ్ , చేజర్ల మనోహర్ చారి తదితరులతో కలిసి నరసింహా యాదవ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు జగన్కు చంపపెట్టు అన్నారు. వైసిపి ప్రభుత్వం పాలనలో నిత్యవసరాలు భారీగా పెరిగిపోయాయన్నారు. జే (జగన్)బ్రాండ్ మద్యం తాగి ప్రజలు అనారోగ్య పాలయ్యారన్నారు. ఎర్రచంద్ర స్మగ్లర్కు చిత్తూరు వైసీపీ సీటు కేటాయించడం లోనే అభ్యర్థులు ఎటువంటి వారో తేటతెల్లమవుతున్నదన్నారు..

చిన్నబ్బ నాయుడుని పరామర్శించిన పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం నారావారిపల్లి గ్రామానికి చెందిన టీడీపి నాయకుడు, టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బంధువు నారా చిన్నబ్బ నాయుడు అనారోగ్యం తో బాధపడుతున్న విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న చిత్తూరు జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నాయకులతో కలసి చిన్నబ్బ నాయుడు ని పరామర్శించారు. ఎగువకూచి వారిపల్లెలో కార్యకర్తల సమావేశం అనంతరం ఆయన పార్టీ నాయకులతో కలిసి చిన్నబ్బ నాయుడును పరామర్శించి కుటుంబ సభ్యులనడిగి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్యస్తుల పట్ల..తస్మాత్ జాగ్రత్త

విశాలాంధ్ర - తిరుపతి : కాలానుగుణంగా రూపాంతరం చెందుతున్న నేరాలు.. నేరస్తుల ప్రవృత్తి.పలు రకాల వేషాలతో ప్రజలను(ఒంటరి మహిళలు వృద్ధులే లక్ష్యంగా) దోచేస్తున్న గజదొంగలు.ప్రస్తుతం కాలంలో జీవన విధానంలో చాలా మార్పులు వచ్చాయి దానికి అనుగుణంగా ఉరుకులు పరుగులతోనే గడిచి పోతుంది ఇదే అదునుగా తలిచి కొందరు మోసగాళ్లు దొంగలు, ఇండ్లలో ఒంటరిగా ఉండే వారిని లక్ష్యంగా చేసుకుని తన పనిని ముగించుకొని వెళుతున్నారు వీరి పట్ల అప్రమత్తంగా ఉండకపోతే మూల్యం చెల్లించక తప్పదు...ముఖ్యంగా పిల్లలకు ట్యూషన్ చెపుతామని మాయ మాటలు చెప్పి అక్రమంగా ఇళ్లల్లోకి చొరబడి విలువైన ఆభరణాలు, వస్తువులను దోచుకుని వెళుతున్నారు. ఈ మధ్య కాలంలో చాలావరకు నేరాలు ఈ తరహాలోనే పునరావృత్తం అవుతున్నాయి.అనకాపల్లి లో జరిగిన ఒక యదార్థ సంఘటన కేబుల్ ఆపరేటర్ గా పని చేసే గోవింద్ అనే అతను అనకాపల్లి గవరపాలెం పార్కు సెంటర్ వద్ద ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలు లక్ష్మీ నారాయణమ్మ మెడకు టవల్ బిగించి హత్యాయత్నం చేసి, 8 తులాల బంగారు గొలుసు కాజేసిన వైనం.ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళలు, వృద్ధులు పాటించవలసిన జాగ్రత్తలు మగవారు ఇంట్లో లేనప్పుడు తెలిసినవారు ఇంటికి వచ్చినా సరే లోపలికి అనుమతించరాదు.ఒకవేళ బంధువులు ఇంటికి వచ్చినా సరే లోనికి అనుమతించి తగు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలి.వాటర్ డెలివరీ బాయ్, గ్యాస్ డెలివరీ బాయ్, కేబుల్ ఆపరేటర్, డిష్ రిపేర్, ఏసీ రిపేర్ వంటి ఇతరత్రా పనులన్నీ కేవలం మగవారు ఇంటి దగ్గర ఉన్నప్పుడే సరిచేసుకోవాలి.అవసరం లేనప్పుడు విలువైన ఆభరణాలను ధరించి ఒంటరిగా బయటకు వెళ్లడం. ఇంట్లో ఉన్నప్పుడు జాగ్రత్తలు పాటించాలి. అనుమానాస్పదంగా ఎవరైనా తారసపడితే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని ప్రజలకు పోలీసు వారు విజ్ఞప్తి చేశారు.

ఆత్మీయతను పంచుతూ.. అభిమానాన్ని చాటుకుంటూ..

బ్రాహ్మణపట్టులో పర్యటించిన చెవిరెడ్డి లక్ష్మీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం బ్రాహ్మణపట్టు గ్రామ పంచాయతీ పరిధిలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి ఆ గ్రామపంచాయతీలో చేసిన ప్రగతి పనుల వివరాలను తెలియపరుస్తూ వచ్చే ఎన్నికల్లో తన బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆదరించాలని అభ్యర్థించారు. తమ గ్రామంలోకి వచ్చిన చెవిరెడ్డి లక్ష్మీకి స్థానిక మహిళలు ఆత్మీయతను పంచుతూ.. హారతులతో స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తండ్రికి తగ్గ తనయునిగా జనం మధ్యకు సేవ చేయడానికి వచ్చిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని నిండు మనస్సుతో ఆశీర్వదించాలని కోరగా తప్పకుండా ఆదరిస్తామని అక్కడి మహిళలు మాట ఇచ్చారు. ఇప్పటి వరకు చేసిన ప్రగతి పనులతో పాటు సంక్షేమ పథకాలు యదావిధిగా కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా, జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అక్కడి మహిళలకు చెవిరెడ్డి లక్ష్మీ విజ్ఞప్తి చేశారు. అంతకు ముందుగా గ్రామ దేవతలకు పూజలు చేసి అంతా మంచి జరగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతనిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర -పీలేరు :ఆర్యవైశ్య సంఘం మరియు. వాసవి క్లబ్, వాసవి కపుల్స్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కూన సత్యం, పామిడి మల్లికార్జున, మహల్ రవి, వాసవి క్లబ్ గవర్నర్ సురేష్ బాబు, జూటూరు అరవింద్ ,జయ, మహీ ధర్, రేవూరి సుధీర్, సకల రమేష్, తులసి కృష్ణ ,హరి,భరత్, శివపనిష్, గోవర్ధన్,అనిల్,సురేష్ శంకర ఉమామహేష్ బాలాజీ, రాచపల్లి కృష్ణమూర్తి,కొత్త కృష్ణమూర్తిపాల్గొన్నారు.

క్యాన్సర్ నివారణలో తిరుపతి జిల్లా ఆదర్శనీయం కావాలి

స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా.ఆర్.వి. కుమార్ పిలుపు

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) శ్రీ బాలాజి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజి (శ్రీ బయో) కమ్యూనిటీ మెడిసిన్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం స్విమ్స్ ఓ.పి.డి బ్లాక్ శ్రీ పద్మావతి ఆడిటోరియంలో "మిడ్ లెవెన్ హెల్త్ ప్రొవైడర్స్‌కు శిక్షణ కార్యక్రమం" ను నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ.. క్యాన్సర్ రోగులను తొలిదశలోనే గుర్తించడం వారికి చికిత్స అందించి ఆసుపత్రులకు తరలించే బాధ్యతలను మిడిల్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ తీసుకోవాలని సూచించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పై ప్రస్తుతం ఇస్తున్న శిక్షణతో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్, కమ్యూనిటి హెల్త్ వర్కర్లు చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. స్విమ్స్ శ్రీ బాలాజి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి క్యాన్సర్ విభాగాలను త్వరలో అందుబాటులోకి తీసుకోస్తామని తెలిపారు.శ్రీ బయో ప్రత్యేకాధికారి డా.ఎం. జయచంద్రా రెడ్డి మాట్లాడుతూ... ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 4వ తేది నుండి పింక్ బస్ ల ద్వారా క్యాన్సర్ నిర్ధారణ శిభిరాలను ఏర్పాటు చేస్తూ అలాగే తిరుపతి జిల్లాను క్యాన్సర్ రహిత జిల్లాగా చేసేందుకు నిర్వహిస్తున్న యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. క్యాన్సర్ పై అవగాహన స్క్రీనింగ్ లో శిక్షణా కార్యక్రమం ప్రపంచంలోనే మొట్టమొదటిదిగా తిరుపతిలో నిర్వహించేందుకు సహకరిస్తున్న టిటిడికి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. 30 యేళ్ళు పైబడిన ప్రతి ఒక్కరిని స్క్రీనింగ్ చేసి క్యాన్సర్ లక్షణాలు వున్న వారిని క్యాన్సర్ బారిన పడబోయే వారిని గుర్తించి ఆసుపత్రులకు చేర్చి చికిత్స ఇప్పించడం ఈ కార్యక్రమంలో భాగమని పేర్కొన్నారు. శిక్షణ పొందినవారు క్యాన్సర్ పై పోరాడే సైనికులుగా పనిచేసి క్యాన్సర్ నివారణకు పాటుపడాలని పిలుపునిచ్చారు.తిరుపతి జిల్లా డి.ఎం.హెచ్.ఓ డా.శ్రీహరి మాట్లాడుతూ.. క్యాన్సర్ పై అవగాహన స్క్రీనింగ్ లో శిక్షణకు తిరుపతి జిల్లా నుండి మెడికల్ ఆఫీసర్లు 90 మంది, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లు 440 మంది. ప్రొగ్రామ్ ఆఫీసర్స్-25 మంది. పాల్గొన్నట్లు చెప్పారు. క్యాన్సర్ నివారణలో తిరుపతి జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బాలాజి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజి నోడల్ ఆఫీసర్ డా.ప్రత్యూష క్యాన్సర్ నిర్ధారణ మరియు నివారణ గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కార్యక్రమానికి విచ్చేసిన మెడికల్ ఆఫీసర్లు, సి.హెచ్.ఓ.ప్రొగ్రామ్ ఆఫీసర్లకు వివరించారు. అనంతరం సి.హెచ్.ఓ.ఎపి హెల్త్ ద్వారా శిక్షణకు హాజరైన వారికి ఎలా ఉపయోగించలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా.నాగరాజు,డా. శ్రీనివాస్ డిపిఎంఓ. డా.అరుణ సులోచన డి ల్యాటో, డా.తేజస్విని డిఎస్ఓ, డా.లావణ్య మరియు కమ్యూనిటీ మెడిసిన్ సిబ్బంది. బయో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీసీలే తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మలు

విశాలాంధ్ర-రామసముద్రం :బీసీలే తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మలని మదనపల్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటిరమేష్ తెలిపారు మంగళవారం రామసముద్రం మండలంలోని గుంతల పేట గ్రామంలో జయహో బిసి సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు వైకాపాలనలో బీసీలపై దాడులు దౌర్జన్యాలు హత్యాకాండలు పెరిగాయని తీవ్రస్థాయిలో విమర్శించారు ఈ సందర్భంగా పలువురు బీసీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బీసీలు పార్టీకి అండదండలని తెలిపారు నాటి స్వర్గీయ నందమూరి తారకరామారావు నేటి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బీసీలను ఆర్థికంగా సామాజికంగా ఆదుకుంటున్నారని కొనియాడారు వైకాపా ప్రభుత్వ పాలనలో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి కుర్చీలు లేకుండా చేశారని తీయబెట్టారు కార్పొరేషన్లను దోచి బీసీలకు ద్రోహం చేశారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసి మదనపల్లి ఎమ్మెల్యేగా రమేష్‌ను గెలిపించు ఉంటామని వాగ్దా నం చేశారు కార్యక్రమంలో యువ నాయకులు యశస్వి రాజ్ చాణిక్య తేజ మండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్ మాజీ అధ్య క్షుడు కొండూరు నారాయణరెడ్డి మండల తెలుగు యువత అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి చిన్ను రాజంపేట పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు సురేంద్ర యాదవ్ మదనపల్లి నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షుడు నాగయ్య మహిళా అధ్యక్షురాలు విజయమ్మ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతి త్యాగరాజు మైనార్టీ నాయకుడు రఫీ పూలకుంట్లపల్లి శ్రీనివాసులు ఏం వి రమణ శ్రీనాథ్ రెడ్డి బందిలి శివ తదితరులు పాల్గొన్నారు

సామాజిక సేవా కార్యక్రమంలో మలబార్ గోల్డ్ - డైమండ్స్ తిరుపతి షోరూం

విశాలాంధ్ర - తిరుపతి : భారత దేశంలో అతిపెద్ద బంగారు, వజ్రాభరణాల వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్- డైమండ్స్, 30 జనవరి 2024 ఉదయం 11 గంటలకు, మలబార్ గోల్డ్- డైమండ్స్ తిరుపతి షోరూంలో, విద్యార్థినులకు స్కాలర్‌షిప్పులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించింది. తిరుపతి నగరం నలుమూలల నుండి విచ్చేసిన విద్యార్థులు మలబార్ గ్రూప్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా ఈ స్కాలర్‌షిప్పులు అందుకున్నారు.తిరుపతి మేయర్ డా.శిరీష ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేయగా, ప్రజాప్రతినిధులు, ఇతర స్థానిక ప్రభుత్వ ప్రతినిధులు, విద్యార్థులు, మలబార్ గోల్డ్ -డైమండ్స్, తిరుపతి జోనల్ హెడ్ నిఖిల్ చంద్రన్, స్టోర్ హెడ్ రెజీశ్ మరియు మలబార్ గ్రూపు మేనేజ్మెంట్ సభ్యులు పాల్గొన్నారు. ప్రతిభ ఆధారంగా 107 మందికి పైగా విద్యార్థి దరఖాస్తుదారులు గుర్తించబడ్డారు మరియు ఒక్కొక్కరికి 8,000 నుండి 10,000 చొప్పున స్కాలర్‌షిప్ 972000 మొత్తాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 107 మంది విద్యార్థులకు చెక్కులను అందజేయగా, రాబోయే రోజుల్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 5,500 మంది పేద విద్యార్థినులను ఎంపిక చేసి రూ 8,000 నుండి 10,000 వరకు స్కాలర్‌షిప్పులు అందిస్తామని ఈ సందర్భంగా మలబార్ గ్రూపు ప్రకటించింది. మలబార్ గ్రూప్ యొక్క నిబద్ధతలో భాగంగా, సామాజిక సేవ కార్యక్రమాలకు, దాతృత్వ కార్యకలాపాలకు, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లాభాలలో 5% ఈ ప్రాంతంలో ఖర్చుపెడుతుంది. మలబార్ గ్రూపు సామాజిక సేవ కార్యక్రమాల్లో ముఖ్యంగా గృహ నిర్మాణం, వైద్య సహాయం, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత మరియు విద్య రంగాల్లో దృష్టి సారిస్తుంది. గత 20 సంవత్సరాలలో మలబార్ గ్రూప్ వారి 'మలబార్ ఛారిటబుల్ ట్రస్ట్' 38.32 కోట్ల రూపాయలకు పైగా వైద్య సహాయంగా వెచ్చించింది, అవసరాల్లో ఉన్న 7.5 లక్షల మందికి తమ సహాయం అందించారు. పేదల గృహనిర్మాణం కోసం 2004లో 'మలబార్ హౌసింగ్ ఛారిటబుల్ ట్రస్ట్' స్థాపించబడింది. ఇప్పటి వరకు ఈ ట్రస్ట్ 19,968 పేద కుటుంబాలకు 66 కోట్ల రూపాయలకు మించి నిధులను అందించింది. 'హోమ్స్ ఫర్ హోమ్‌లెస్' కార్యక్రమం కింద మలబార్ గ్రూప్ 734 మందికి పైగా వ్యక్తులకు ఇళ్ల నిర్మాణం కోసం ఖ్రూ.3,67,00,000 ఆర్థిక సహాయం అందించారు.ఎడిటర్స్ నోట్ విభిన్న వ్యాపార సమ్మేళనంతో 1993లో స్థాపించబడిన మలబార్ గ్రూప్ యొక్క ఫ్లాగ్‌షిప్ కంపెనీ మలబార్ గోల్డ్ డైమండ్స్.భారతదేశంలోని కేరళలో ప్రధాన కార్యాలయం కలిగియున్న మలబార్ గోల్డ్ డైమండ్స్, భారతదేశం, మిడిల్ ఈస్ట్ ఫార్ ఈస్ట్ అంతటా శాఖలతో బంగారం, వజ్రాలు, వెండి మరియు జీవనశ్కైలి ఆభరణాల రంగంలో తమ కార్యకలాపాలకు ప్రఖ్యాతిగాంచింది. ప్రపంచ వ్యాప్తంగా 300 షోరూములతో 4.51 బిలియన్ డాలర్ల వార్షిక టర్నోవరు కలిగియుంది.వివిధ రకాల అభిరుచులు గల ఖాతాదారుల అవసరాలను తీర్చడానికి ప్రస్తుతం 12 ఆభరణాల బ్రాండ్‌లను కలిగి ఉంది మలబార్ గోల్డ్ డైమండ్స్. నాణ్యమైన ఉత్పత్తులతో, అద్భుతమైన సేవలతో అగ్రపథాన సాగుతున్న మలబార్ గ్రూపు తమ లాభాల్లో 5 శాతాన్ని సామాజిక సేవా కార్యక్రమాల కోసం వెచ్చిస్తుంది. మరింత సమాచారం కోసంwww.malabargoldanddiamonds.com వెబ్ సైట్ సందర్శించండి.

జగన్ ఎన్ని కుట్రలు చేసినా జనమంతా బాబు వెంటే

నిజం గెలవడానికి ఆలస్యం కావచ్చు కానీ ఖచ్చితంగా గెలుస్తుంది - మాజీ మంత్రి అమరనాథ రెడ్డి

విశాలాంధ్ర -పలమనేరు : జగన్ రెడ్డి చంద్రబాబు పై ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్ర ప్రజలంతా బాబు వెంటే ఉన్నారని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు పై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైన ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ముందస్తుబేలు రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటీషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడాన్ని ఆయన స్వాగతించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. చంద్రబాబు నాయుడుని ఇబ్బంది పెట్టాలని చూస్తున్న ఈ జగన్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీం కోర్టు తీర్పు ఒక చెంపపెట్టు లాంటిది అన్నారు. అధికారం ఉందని జగన్ రెడ్డి అండ్ కో పెట్టినవి తప్పుడు కేసులని సుప్రీంకోర్టు తీర్పుతో వెల్లడైందన్నారు. గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పునే సుప్రీంకోర్టు కూడా సమర్ధించిందని సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలకు ఇప్పటికైనా జగన్ రెడ్డి మరియు వైసీపీ నాయకులు సిగ్గుపడాలన్నారు. జగన్ రెడ్డి అనాలోచిత చర్యల కారణంగా వైసిపి పై అసంతృప్తితో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు పార్టీని వీడుతున్నరన్నారు. పార్టీలో జగన్ తన ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికి ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను పావులుగా వాడుకుంటున్నారని, పార్టీ మీద వైసిపి నాయకుల మీద వ్యతిరేకత ఉందనే కారణంతో వారిని ఒక సీటు నుంచి మరో సీటుకు మార్చుతున్నారన్నారు. తనకు కేటాయించిన తిరుపతి పార్లమెంటు సీటును సత్యవేడు ప్రస్తుత ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తిరస్కరించడం, జగన్ రెడ్డి మీద వ్యతిరేకతతో నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు, కృష్ణాజిల్లా మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్, ఆయన గుర్తు చేశారు. ప్రతిపక్ష నాయకుల మీద తప్పుడు కేసులు పెడుతూ ప్రజా ధనాన్ని ఈ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని మరియు అక్రమ కేసులు పెట్టి వాటిని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవాలని చూస్తున్నారన్నారు. నిజం గెలవడానికి ఆలస్యం కావచ్చు కానీ ఖచ్చితంగా నిజం గెలుస్తుందని ఇప్పటికైనా జగన్ రెడ్డి ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని ఆయన హితవు పలికారు.

యధేచ్ఛగా కలప అక్రమ రవాణా

విశాలాంధ్ర-చౌడేపల్లి : మండలంలో కలప అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలు గా విరజిల్లుతుంది.చెట్లను పెంచండి అంటూ ప్రభుత్వాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఏమిటి లాభం.అధికారులు మామూళ్ళ మత్తులో పడి విలువైన వృక్ష సంపదను నశింపచేస్తున్నారు. అక్రమార్కులతో చేతులు కలిపి వృక్షసంపదను ప్రక్కదారి పట్టిస్తున్నారు. ఇది ఏమని సామాన్యులు ప్రశ్నిస్తే రాజకీయ అండదండలు ప్రదర్శిస్తున్నారు.అన్నింటికి రాజకీయం పులుపుచున్నారని పలువిమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కావున సంబంధిత అధికారులు వెంటనే ఇటువంటి వాటి పైన ఖఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు అంటున్నారు.

కలెక్టరేట ఎదుట డిఆర్డిఏ సిబ్బంది ధర్నా

విశాలాంధ్ర -చిత్తూరు: వైయస్సార్ క్రాంతి పథంలో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కార్యదర్శి మోహనకృష్ణ మాట్లాడుతూ డిఆర్డిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైయస్సార్ క్రాంతి పథం లో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని, హెచ్ ఆర్ ఏ, ఈపీఎఫ్ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సీఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించేంతవరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామన్నారు. సమ్మెలో కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రజని ఉప కార్యదర్శి సుధాకర్ కోశాధికారి ఉమాపతి జిల్లా కార్యదర్శి మోహన కృష్ణ , ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

అవ్వారు సుబ్రహ్మణ్యంకు డాక్టరేట్

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి అవ్వారు సుబ్రహ్మణ్యంకు డాక్టరేట్ డిగ్రీని ప్రధానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి మూడే దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆచార్య ఆర్వీఎస్. సత్యనారాయణ పర్యవేక్షణలో " పర్ఫామెన్స్ ఎన్హాన్స్మెంట్ టెక్నిక్స్ ఫర్ డబుల్ బ్యాలెన్స్‌డ్ డౌన్ కన్వర్షన్ మిక్సర్ : ఏ క్రిటికల్ స్టడీ " అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వెల్లడించారు. ఇందుకుగాను సుబ్రహ్మణ్యంకు డాక్టరేట్ డిగ్రీని ప్రధానం చేసినట్లు వివరించారు. సుబ్రహ్మణ్యం పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్స్ లలో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించారు. అల్లారు సుబ్రహ్మణ్యం కు డాక్టరేట్ డిగ్రీ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యేగా గెలిపించండి

ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయ నంద రెడ్డి

విశాలాంధ్ర -చిత్తూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ చిత్తూర్ అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త విజయానంద రెడ్డి కోరారు. మంగళవారం చిత్తూరు నగరంలోని ఒకటో డివిజన్ నుంచి ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎలాంటి స్వలాభ పేక్ష లేకుండా ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేశానని. తనను ఎన్నికల్లో గెలిపిస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ,చిత్తూరు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని మరింత అభివృద్ధి జరగాలంటే ప్రజాసేవ చేసేవారికి ప్రజలు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్యాబులను సక్రమంగా వినియోగించుకోవాలి

విశాలాంధ్ర -పలమనేరు : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఇచ్చిన బైజూస్ టాబ్ లు మరియు పాఠశాలలకు ఇచ్చిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ పేనర్స్ సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి, ఎ.ఎల్.యస్ కొర్డినేటర్ పి.అజయ్ కుమార్ రెడ్డి ,మండల విద్యాశాఖాధికారిణి లీలా రాణి తెలిపారు . మంగళవారం పట్టణంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు.. ఈసందర్భంగా వారు మాట్లాడుకూ జైజూస్ ట్యాబులు వందకు మదశాతం వినియోగించుకుని ఆయా సబ్జెక్టు లలో మంచి పట్టు సాధించాలని అదేవిధంగా ఐ ఎఫ్ పి ను ఉపయోగించుకుని ప్రతి ఒక ఉపాధ్యాయులు సబ్జెక్టు ను బోధించాలని తెలిపారు. పిల్లలు కూడా ఏవిదంగా ఉపయోగించుకోవడంపై ప్రతీ ఉ పాధ్యాయుడు టాబ్ లపై, ఐఎఫ్‌పి పై ఉపాధ్యాయులు విద్యార్థులకు సహాయపడాలని సూచించారు.

శివయ్య సేవలో బీజేపీ నేత లక్ష్మణ్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం రాజ్యసభ సభ్యులు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, శ్రీకాళహస్తి బీజేపీ నేతలు ఈయనకు దక్షిణ గోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలోఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, కండ్రిగ ఉమ, మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ రౌండ్ -1 లో ఎంజిఎం విద్యార్థులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ రౌండ్ -1లో ఎంజిఎం స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఎంజీఎం స్కూల్ నందు నిర్వహించిన 2023-24 అకాడమిక్ సంవత్సరం లో ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ రౌండ్ -1 పరీక్ష ఫలితాలలో ఇంగ్లీష్ ,మాథ్స్, సైన్స్ 200 మంది విద్యార్థులకు గాను 170 మంది విద్యార్థులకు రౌండ్-2 కి ఎంపిక అవ్వడం ఆనంద దాయకం అని ఎంజీఎం స్కూల్ హెడ్మాస్టర్ ఈ.ముని రత్నం నాయుడు పేర్కొన్నారు. రౌండ్ -2 కి క్వాలిఫై అయిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం స్కూల్ హెడ్మాస్టర్ ఈ.ముని రత్నం నాయుడు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో టీడీపీ నేత యార్లగడ్డ వెంకట్రావు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం గన్నవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి యార్లగడ్డ వెంకట్రావు, చిత్తూరు తెలుగుదేశం పార్టీ నాయకులు గురజాల జగన్మోహన్ దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నేతలు వీరికి స్వాగతం పలికారు. యార్లగడ్డ వెంకట్రావు, గురజాల జగన్మోహన్ మొదట రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, యశ్వంత్, వివేక్, మణికంఠ, రాకేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

తిరుపతి, వడమాలపేట, డక్కిలి, దొరవారిసత్రం, తడ, సూళ్ళూరుపేట రూరల్,గూడూరు రూరల్,
వెంకటగిరి రూరల్, నగరి, పూతలపట్టు, ఐరాల, తవణంపల్లి, పెనుమూరు,
ఎస్.ఆర్.పురం, చిత్తూరు రూరల్, పలమనేరు రూరల్, గుడుపల్లి, శాంతిపురం

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 94909 52134